

వినయ్‌భాస్కర్‌ను సత్కరిస్తున్న బిల్డర్ అసోసియేషన్ బాధ్యులు


గిర్మాజీపేట : ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు


కాజీపేట : బాపూజీనగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు


హనుమకొండ సిటీ : కాకతీయ కాలనీలో

## వినయ్‌భాస్కర్‌కు బిల్డర్ అసోసియేషన్ మద్దతు

హసన్‌పర్తి, నవంబర్ 18 : గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి చేసినందున బీఆర్ఎస్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బిల్డర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ కేంద్రం బాధ్యులు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం చింగతట్టులో సమావేశం నిర్వహించి, ఏకగ్రీవ తీర్మానం చేశారు. వినయ్‌భాస్కర్ గెలుపు కోసం కృషి చేస్తామని ప్రకటించారు. అనంతరం చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. తన గెలుపు కోసం మద్దతును ప్రకటించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### హార్టికల్చర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మద్దతు

హనుమకొండ : దాస్యం వినయ్ భాస్కర్‌కు హార్టికల్చర్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మద్దతు ప్రకటించారు. వివిధ పార్కుల్లో పనిచేసే ఉద్యోగుల సమావేశం శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ హార్టికల్చర్ విభాగంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్న వారికి అండగా నిలుస్తానని అన్నారు. వేతనం పెంచేందుకు కృషి చేస్తానన్నారు. తాను గెలిచిన తర్వాత ఉద్యోగ భద్రత కోసం మంత్రి కేటీఆర్‌తో మాట్లాడతానని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, నాయకులు దేవ సుబ్రహ్మణ్యం, లక్క రంజిత్ చందర్, సత్యం, రాపర్తి ప్రసాద్, కర్ణాకర్, సాంబయ్య, పుప్పల ప్రభాకర్ పాల్గొన్నారు.

### ఎన్జీవోస్ కాలనీకి ప్రత్యేక గుర్తింపు : చీఫ్ విప్

నయీంనగర్ : తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వడ్డేపల్లిలోని ఎన్జీవోస్ కాలనీకి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. శనివారం ఎన్జీవోస్ కాలనీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి వినయ్‌భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఎన్జీవోస్ కాలనీతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందన్నారు. కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 58వ డివిజన్‌ను రూ.25.60కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ నెల 30న నిర్వహించే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వినయ్‌భాస్కర్‌ను కాలనీవాసులు గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహితా రాజు, దేవయ్య, నరసింహ, కొక్కిరాల రవీందర్‌రావు, అనిల్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

### 23న మున్నూరు కాపుల కృతజ్ఞత సభ

హనుమకొండ, నవంబర్ 18 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం ఈ నెల 23న మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపుల ఆత్మీయ ఆశీర్వాద కృతజ్ఞతా సభ నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య తెలిపారు. శనివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ పశ్చిమ అభ్యర్థిగా దాస్యం వినయ్ భాస్కర్‌కు సీఎం కేసీఆర్ టికెట్ ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయనను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని, ఐదో సారి కూడా గెలిపించుకుంటామన్నారు. హనుమకొండలో మున్నూరు కాపు భవన నిర్మాణానికి రూ. 5.50 కోట్లు మంజూరు చేయించడంతో పాటు రూ.70 లక్షల టాక్స్ కూడా కేటీఆర్‌తో మాట్లాడి మాఫీ చేయించినట్లు తెలిపారు. మున్నూరు కాపుల కోసం పాటుపడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్‌ను బలపరుస్తూ ఆత్మీయ ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పెరుకారి శ్రీధర్‌రావు, జిల్లా కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, రాష్ట్ర నాయకులు వద్దిరాజు వెంకన్న, బండి కుమారస్వామి, వాసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జన నాయకుడు దాస్యం వినయ్‌భాస్కర్

- భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- కుడా చైర్మన్ సుందర్‌రాజ్
- బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం


హనుమకొండ చౌరస్తా : 7వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్న కుడా చైర్మన్ సుందర్‌రాజ్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 18: జనం కోసమే మనం అనే నాయకుడు వినయ్‌భాస్కర్ అని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. 7వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఆయన బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేవలం ఓట్లప్పుడు కాకుండా వినయ్‌భాస్కర్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారన్నారు. రూ.5 వేల కోట్లతో నియోజకవర్గంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పించినట్లు వివరించారు. నగరాన్ని ఐటీ, ఎడ్యుకేషనల్, కల్చరల్, హెల్త్ హబ్‌గా మార్చడంలో విశేషంగా కృషి చేశారన్నారు. అన్ని వర్గాలకు అండగా నిలిచిన నాయకుడిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, ఇన్‌చార్జి శ్రీరాం కిరణ్‌కుమార్, మధు, చారి పాల్గొన్నారు.

**61వ డివిజన్‌లో...**

కాజీపేట : పట్టణంలోని 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్‌లో దాస్యం వినయ్‌భాస్కర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దాస్యం రేవతి భాస్కర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో వినయ్ భాస్కర్ ముందుంచారన్నారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు, బీఆర్ఎస్, జాగృతి నాయకులు పాల్గొన్నారు.

**47వ డివిజన్‌లో..**

కాజీపేట 47వ డివిజన్‌లోని కాలనీల్లో బూత్ నాయకులు సిరిల్‌లారెన్స్, మర్యాల కృష్ణ, కొండేటి సునంద్, బొట్టు రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ సంకు నర్సింగరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నార్లగిరి రమేశ్ వేర్వేరుగా పాల్గొని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను, వినయ్‌భాస్కర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. డివిజన్ ఇన్‌చార్జి శిరుమల్ల దశరథం, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు, గబ్బెట శ్రీనివాస్, మైలారం శంకర్, పోతుల సాంబయ్య, జేరిపోతుల వెంకన్న, కొమురవెల్లి శ్రీనివాస్, రాజ్‌కుమార్, నర్సింగరావు, శ్రీకాంత్, శ్రీనివాస్, నాగేశ్, రాజేందర్, కుమారస్వామి, కక్కిరాజు, పూర్ణిమ రాబర్ట్, నాయిని విజయ్ పాల్గొన్నారు.

**మరోసారి ఆశీర్వదించడండి**

గిర్మాజీపేట : దాస్యం వినయ్‌భాస్కర్‌ను మరోసారి ఆశీర్వదించాలని నియోజకవర్గ కోఆర్డినేటర్ నార్లగిరి రమేశ్ కోరారు. 29వ డివిజన్‌లో సీనియర్ నాయకుడు రాచర్ల రాము ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, ముప్పు సతీశ్, నక్క జ్యోతి, గుడిబోయిన శ్రీనివాస్, అలవాల జైరాజ్, వంగూరి వేంకటేశ్వర్లు, మహ్మద్ జలీల్‌పాషా, గౌస్‌పాషా, ఫర్దీన్, సింగాపురం వంశీ, రాచర్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

**సిక్కుల ఇంటింటా ప్రచారం**

హనుమకొండ సిటీ : వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం 9వ డివిజన్‌లోని కాకతీయ కాలనీలో బూత్ కన్వీనర్ జూని ఆజాద్ సింగ్ ఆధ్వర్యంలో సిక్కులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. నిరుపేదలను అక్కున చేర్చుకొని మానవత్వాన్ని చాటుకునే వినయ్‌భాస్కర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి దర్శన్‌సింగ్, దీప్‌సింగ్, గరుముఖ్‌సింగ్, అమర్జిత్ సింగ్, గుల్దీప్‌సింగ్, పూజారిసింగ్, బల్దీప్ సింగ్, తరుసింగ్, శ్రీను పాల్గొన్నారు.

## ఈవీఎంల రెండో దశ ర్యాండమైజేషన్

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్**


మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, నవంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఈవీఎంల రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ హెచ్‌ఎన్ గోపాలకృష్ణ, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ ఈవీఎం రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పరకాల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలు, పశ్చిమలో 244 పోలింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు. హనుమకొండ రెవెన్యూ జిల్లాలో మొత్తం 484 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్ అధికారి, సహాయక ప్రిసైడింగ్ అధికారి, వోపీవోలను కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయించినట్లు పేర్కొన్నారు. రెండు నియోజకవర్గాల్లో మొత్తం 5,08,218మంది ఓటర్లు ఉండగా, ఇందులో దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన ఓటర్లు 16,838 ఉన్నారని తెలిపారు. పరకాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 57, వరంగల్ పశ్చిమలో 56 ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆర్‌డీవోలు ఎల్ రమేశ్, శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏనుగుల రాంప్రసాద్, ఈవీ శ్రీనివాస్‌రావు, రావు అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టర్‌కు ఓటరు స్లిప్ అందజేత**

హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు కలెక్టర్ బంగ్లాలో శనివారం స్థానిక బీఎల్‌వో ఓటర్ స్లిప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం నుంచి జిల్లాలో ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాలలోని 207వ పోలింగ్ కేంద్రంలో తన ఓటును వినియోగించుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఓటరుకు ఇన్ఫర్మేషన్ స్లిప్‌ను బీఆఎల్‌వోలు అందజేయాలనిసూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, సూపర్‌వైజర్ షాకిర్ పాల్గొన్నారు.

## నేడు యువ ఓటర్లకు క్రికెట్ మ్యాచ్

హనుమకొండ, నవంబర్ 18: స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉత్సాహవంతమైన యువ ఓటర్లకు ఆదివారం హనుమకొండలోని జేఎన్‌ఎస్‌లో క్రికెట్ మ్యాచ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై యువతకు అవగాహన కల్పించడంలో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లాల క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## 22న పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

హనుమకొండ సిటీ, నవంబర్18 :హంటర్‌రోడ్డులోని విష్ణుప్రియ గార్డెన్‌లో 4వ డివిజన్ శ్రీ భక్తజన మార్కండేయ పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు తెలిపారు. శనివారం రెడ్డికాలనీలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుర్రపు రమేశ్, కోశాధికారి నరెట్ల మహేందర్, ఉపాధ్యక్షుడు బేతి రమేశ్, గోరంట్ల రాజ్‌కుమార్, గంజి రాజేందర్, బత్తుల మహేందర్, కూచన సురేశ్, చెన్నూరి రాజు, దుంపేటి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బత్తుల రమేశ్‌బాబు